# ప్రజా మనోబలం

తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ప్రచురణ : జగిత్యాల సంపుటి : 05 సంచిక : 180 పేజీలు : 04 వెల రూ. 2 గురువారం 01 - 01 - 2026




రాజస్థాన్‌లో కారులో 150 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం

## తెలంగాణలో 14 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్!

- కొత్త ఏడాదిలో ప్రకటన వెలువడే అవకాశం
- రెండేళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులు
- సిబ్బందిపై పనిభారం తగ్గించేందుకు ప్రభుత్వ నిర్ణయం
- రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇప్పటివరకు మూడు విడతలుగా (2016, 2018, 2022) పోలీసు నియామకాలు



తెలంగాణలోని నిరుద్యోగుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడనుంది. పోలీస్ శాఖలో భారీ స్థాయిలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. సుమారు 14 వేల స్టయిపెండరీ క్యాడెట్ కానిస్టేబుల్ పోస్టులతో పాటు ఇతర యూనిఫామ్ సర్వీసుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం డీజీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉన్నాయని, నూతన సంవత్సర కానుకగా అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇప్పటివరకు మూడు విడతలుగా (2016, 2018, 2022) పోలీసు నియామకాలు జరిగాయి. అయితే 2023 నుంచి

- మిగతా 2 లో

## పిల్లలకు సరిగ్గా అన్నం పెట్టలేని చేతగాని సర్కారు ఇది



2 లో

- మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్
- మన ఊరు మన బడి కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం
- పేద, మధ్య తరగతి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కేసీఆర్ ఆలోచిస్తే, రేవంత్ రెడ్డి ఆ లక్ష్యాన్ని నీరుగా అరుస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు.




## ఆ విషయంలోల వెనుకబడిపోయాం

- మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు
- సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై మంత్రి పొంగులేటి హాట్ కామెంట్స్ చేశారు.
- 2025 సంత్సరంలో తీపితో పాటు కొద్దిగా చేదు, వగరును రుచి చూశాం
- 2026 సంవత్సరంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలంతా సంతోషాన్నే చూడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు
- గత 20 ఏళ్లలో లేని అభివృద్ధి ఈ రెండేళ్లలో జరిగిందని ప్రజాక్షేత్రంలో నిలిచేది మనమేనన్నారు మంత్రి పొంగులేటి



2025 సంత్సరంలో తీపితో పాటు కొద్దిగా చేదు, వగరును రుచి చూశామని రాబోయే 2026 సంవత్సరంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలంతా సంతోషాన్నే చూడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఇవాళ ఖమ్మం జిల్లా పాలేరులో నూతనంగా గెలిచిన సర్పంచ్‌లు వార్డు మెంబర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంచాయతీ

- మిగతా 2 లో

## చైనాకు షాకిచ్చిన భారత్.. స్టీల్ దిగుమతులపై పన్ను

- చైనా నుంచి దిగుమతయ్యే చౌక ఉత్పత్తులే టార్గెట్
- కొన్ని రకాల స్టీల్ ఉత్పత్తులపై 12 శాతం టారిఫ్ విధించిన కేంద్రం
- దేశీయ ఉక్కు తయారీదారుల ప్రయోజనాలను కాపాడేందుకేనని వెల్లడి



2 లో

## వైఎస్ఆర్ తెచ్చిన స్కీమ్‌కు.. మోదీ తెచ్చిన చట్టానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది



- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- ఉమ్మడి ఏపీలో వైఎస్ హయాంలోనే ఉపాధి చట్టానికి బీజం పడిందన్న షర్మిల
- నరేగా చట్టాన్ని మార్చి కేంద్రం పేదల పొట్టకొడుతోందంటూ ఫైర్
- గ్రామసభల నిర్ణయాధికారాన్ని ఢిల్లీ చేతుల్లో పెట్టడం అన్యాయం అని ఆవేదన
- వీబీ జీ రామ్ జీ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- అన్ని జిల్లాల్లో భారీ ఎత్తున నిరసనలకు కాంగ్రెస్ పిలుపు

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కృషితో, కాంగ్రెస్ హయాంలో ఈ చట్టానికి బీజం పడిందని, దేశానికే ఆదర్శంగా నిలిచిన ఈ పథకాన్ని ప్రధాని మోదీ నిర్వీర్యం చేస్తున్నారని ఆమె ఆరోపించారు.గత 20 ఏళ్లలో ఉపాధి హామీ ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్లు నిధులు వచ్చాయని, పేదలకు

- మిగతా 2 లో

## ఏపీలో ముందస్తు పింఛన్ల పండగ

- శ్రీకాకుళంలో 9 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల బకాయిలు అందజేత
- నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 63.12 లక్షల మందికి రూ.2,743 కోట్లు విడుదల
- శ్రీకాకుళం జిల్లాలో 9 మందికి రూ.18 లక్షల బకాయిలు అందజేసిన మంత్రి అచ్చెన్న
- పింఛనుదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు



2 లో

## ఆంధ్రప్రదేశ 2025లో 11.28 శాతం ఆర్థిక వృద్ధిరేటు

- సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్లాది మందికి సంక్షేమ ఫలాలు, నేరుగా నగదు బదిలీ
- విశాఖ సీఐఐ సదస్సు ద్వారా రూ.13.25 లక్షల కోట్ల విలువైన పెట్టుబడుల ఒప్పందాలు
- మెగా డీఎస్సీ, పోలీస్ నియామకాలతో యువతకు ప్రభుత్వ ఉద్యోగాల కల్పన
- అమరావతి, పోలవరం పనుల్లో పురోగతి, గ్రామీణ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
- సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా 2026లో మరిన్ని కార్యక్రమాలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం
- ఆర్థికంగా, పరిపాలనపరంగా ఎదురైన సవాళ్లను అధిగమించి, 2025లో రాష్ట్రం ఒక స్పష్టమైన అభివృద్ధి బాట



2024లో చారిత్రక తీర్పుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి తొలి ఆరు నెలలు వ్యవస్థలను చక్కదిద్దడానికే సరిపోయింది. ఆర్థికంగా, పరిపాలనపరంగా ఎదురైన సవాళ్లను అధిగమించి, 2025లో రాష్ట్రం ఒక స్పష్టమైన అభివృద్ధి బాట పట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ, విభజనానంతర ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి ప్రగతి పథంలో నడిపించేందుకు ఈ ఏడాదిని ఒక వేదికగా మార్చుకుంది. ఒకవైపు ప్రజల తక్షణ అవసరాలను తీర్చే సంక్షేమ పథకాలు, మరోవైపు రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేసే దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను ఏకకాలంలో అమలు చేయడం 2025లో ప్రభుత్వ పాలనలో కనిపించిన ప్రధాన లక్షణం. ఈ క్రమంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధిరేటు 11.28 శాతానికి చేరడం విశేషం. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలే లక్ష్యంగా, కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పథకాలను ఈ ఏడాది విజయవంతంగా అమలు చేసింది.

- మిగతా 2 లో

## ఆలయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు

- ఆ మూడు ఘటనలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరణ
- ఆలయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరిక
- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులకు దిశానిర్దేశం
- ద్రాక్షారామం శివలింగం ధ్వంసం కేసులో నిందితుడి అరెస్ట్
- నంద్యాల ఆలయంలో వెండి వస్తువుల మాయంపై విచారణాధికారి నియామకం
- సింహాచలంలో భక్తుడి పట్ల దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై ఎఫ్ఐఆర్



రాష్ట్రంలోని దేవాలయాల్లో ఎలాంటి అక్రమాలు, అపచారాలు జరిగినా ఉపేక్షించేది లేదని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయాల పవిత్రతకు భంగం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా, వారు ఎంతటి వారైనా ద

- మిగతా 2 లో

# సంపాదకీయం

## భైటి యుద్ధాలు, లోపలి ఖాళీలు

ఐదు దశాబ్దాలుగా తెలంగాణ సమాజ గుండె చప్పుడును అక్షరంలో పలికిస్తున్నాడు రామా చంద్రమౌళి. హృదయపు గదిలోని సముద్రాన్ని తన చేతి వేళ్ళ కోసల నుండి అక్షర బిందువులుగా ఈ నేల మీదికి ప్రవహింపజేస్తున్నాడు. ఊపిరాడని ఉక్కపోతను, లోలోపలి ఎడతెగని వర్షాన్ని, వాడిన మల్లెల ఇగిరిపోయిన పరిమళాన్ని కథలుగా, కవిత్వంగా రాస్తూపోతున్నాడు.రామా చంద్రమౌళి ఈ ఏభైఐదేళ్ళలో పద్దెనిమిది కవితా సంపుటాలు తెచ్చాడు. "జీవించడం ఒక వ్యూహం" అని, "జీవితపు పాఠ్యప్రణాళికను తెలు సుకోవడమే జీవితం" అనీ అంటాడు తన కవిత్వంలో. "చూస్తూ చూస్తుండగానే/ జీవితాలు సరళమౌతున్నట్టనిపిస్తూనే సంక్లిష్టమౌతున్నాయి/ మనకు స్పృహ లేకుండానే సగం నికర జీవితాన్ని మొబైల్స్, టీవీలు/ మింగేస్తున్నాయి.../ అన్నీ టచ్ స్క్రీన్లు.. టచ్ స్క్రీన్లే/ ఎక్కడ దేన్ని తాకితే ఏది తెరుచుకుంటుందో../ విప్పుకుంటుందో తెలియదు అన్నీ అతిస్వేచ్ఛలు../ అతి ప్రవర్తనలు.. అతి అతిక్రమణలు/ ఔటాఫ్ కాలింగ్ ఏరియాలు../ రాత్రుళ్ళను కాగితాల్లా కాల్చేస్తూ ఎక్కడో తనను తాను పోగొట్టుకుంటూ../ నిద్ర గుండెలపై రాలుతున్న సూదుల వాన" అంటాడు. మనుషులు పక్క పక్కన్నే జీవిస్తూ.. మరణిస్తున్న విషాదం అతని కవిత్వం నిండా పరుచుకుంటుంది.జీవితాన్ని వస్త్రగాలం పట్టి, లోతైన తాత్త్వికతతో రామా చంద్రమౌళి ఇప్పటికి దాకా 420 కథల్ని నేశాడు. కథల నిండా చిత్తడి చిత్తడి అయిన జీవితపు 'లోపలి ఖాళీ'! సమాజ సంక్లిష్టతలను విశ్లేషిస్తూనే, మనిషి అంతరంగాన్ని ఆవిష్కరించడం ఆయన కథల ప్రత్యేకత. మారుతున్న కాలంలో మనిషి విలువల పతనాన్ని చూసి ఆవేదన చెందుతాడు. బాధితుల పట్ల కరుణ, అణగారిన వర్గాల పట్ల సానుభూతి ఆయన రచనల్లో అంతర్లీనంగా ప్రవహించే మానవత్వానికి నిదర్శనం. సమాజం ఎంత యాంత్రికంగా మారినా, మనిషిలోని 'ఆర్ద్రత' చనిపోకూడదని ఆయన కథలు ప్రబోధిస్తాయి. అస్తిత్వవాదం (జు×అర్వత్‌ఖుశ్రీఅంఎ) పట్ల ఆయనకు ఉన్న అవగాహన కథల్లోని పాత్రల చిత్రణలో కనిపిస్తుంది. భౌతిక ప్రపంచానికి, ఆత్మీయ ప్రపంచానికి మధ్య ఉన్న సన్నని గీతను ఆయన తాత్త్విక దృష్టితో విశ్లేషిస్తారు. ఈ తాత్త్వికత పాఠకుడిని ఆలోచనలో పడేసి, తనను తాను వెతుక్కునేలా చేస్తుంది.ఆయన భాష సరళంగా ఉంటూనే గాఢత కలిగి ఉంటుంది. వరంగల్ ప్రాంత యాసను అత్యంత సహజంగా వాడతాడు. పాత్రల సంభాషణలు బలమైన ఆలోచనను మోసుకెళ్తాయి. మానవత్వపు విలువలను తాత్త్వికతతో మేళవించి, సైన్స్ కోణంలో విశ్లేషిస్తాడు. ఆధునిక కాలంలో మనిషి కోల్పోతున్న సహజత్వాన్ని గుర్తు చేస్తూ, రేపటి ప్రపంచం పట్ల ఒక హెచ్చరికను, అదే సమయంలో ఒక ఆశను ఆయన తన కథల ద్వారా కల్పిస్తాడు. 'ఆత్మ అగ్ని.. అది నిన్ను దహిస్తుంది', 'నిర్వాణ', 'మోహవిమోహం', 'పిడికెడు పక్షి.. వినీలాకాశం', 'ఏమిటి అంటే ఏమీ లేదు' లాంటి కథలు మనల్ని కుదిపేసి, వెంటాడుతాయి.చంద్రమౌళి ఇప్పటిదాకా ముప్పయి ఆరు నవలలు రాశాడు. ప్రతి నవలలో ఒక అంతర్లీన తాత్త్విక ప్రశ్న ఉంటుంది. మనిషి తన ఉనికిని ఎలా కాపాడుకోవాలి? విలువల పతనాన్ని ఎలా అడ్డుకోవాలి? అనే అంశాలపై ఆయన పాత్రలు నిరంతరం మధనపడుతూ ఉంటాయి. ఈ తాత్త్విక చింతనే ఆయన నవలలకు ఒక గాంభీర్యాన్ని చేకూరుస్తుంది. మానవత్వం ఒక అంతిమ లక్ష్యంగా నిలుస్తుంది. ఆయన నవలల్లో ఒక మైలురాయిలాంటి నవల 'కాలనాళిక'. గడిచిన 80ఏళ్ల తెలంగాణ చారిత్రక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక జీవితమంతా ఈ నవలలో అక్షరీకృతమైంది. నిజాం పాలనలోని అణచివేత, రజాకార్ల ఆగడాలు, వాటిని ఎదిరించిన రైతాంగ పోరాటాన్ని చంద్రమౌళి అత్యంత ప్రామా ణికంగా చిత్రించాడు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెమ్మదిగా మారుతున్న రాజకీయ సమీకరణాలు, నక్సల్బరీ ఉద్యమ ప్రభావం, విద్యావంతులైన యువతలో కలిగిన చైతన్యాన్ని ఈ నవలలో చూడవచ్చు. మలిదశ తెలంగాణ ఉద్యమ నేపథ్యం, ప్రాంతీయ అస్తిత్వం కోసం జరిగిన పోరాటం, ప్రస్తుత గ్లోబలైజేషన్ కాలంలో మనిషి విలువలు మారటాన్ని కూడా ఈ నవల స్పృశిస్తుంది. ఈ నవలలోనూ కథానాయకుడి ఆలోచనల్లో లేదా చర్చల్లో సైన్స్ అంశాలను చాలా సహజంగా చొప్పిస్తారు. ఉదాహరణకు, ఒక మనిషి ప్రవర్తనను కేవలం విధిగా చూడకుండా, మెదడులోని రసాయన మార్పులు లేదా పరిణామ క్రమంతో ముడిపెట్టి విశ్లేషించడం ఆయన శైలి. రామా చంద్రమౌళి తన 36కు పైగా నవలల ద్వారా తెలుగు సాహిత్యానికి ఒక "సామాజికశాస్త్రీయ" రూపాన్ని ఇచ్చారు. 'మొదటి చీమ', 'జాయపసేనాని', 'తొవ్వ', 'అతీతం' అనే మరో నాలుగు నాటకాల్ని కూడా రాశారు. 'జాయపసేనాని' నాటకం జాతీయ స్థాయిలో ఉత్తమ నాటకంగా అవార్డు పొందింది. ఆయన సాహిత్యానికి తెలుగు నేల మీద ఉన్న ప్రతి అవార్డు లభించింది.ఒకవైపు ఆర్ద్రమైన మానవత్వం, మరోవైపు లోతైన తాత్త్విక చింతన, ఇంకోవైపు నిర్మొహమాటమైన సాహిత్య విమర్శ ఈ మూడింటి కలయికే చంద్రమౌళి సాహిత్యం. భవిష్యత్తు తరాలకు తెలంగాణ మట్టి వాసనను, ఆధునికతతో కూడిన మేధస్సును అందించిన ఆయన రచనలు తెలుగు సాహితీ వనంలో ఎప్పటికీ వాడని పరిమళాలు.


## వైఎస్ఆర్ తెచ్చిన స్కీమ్‌కు.. మోదీ తెచ్చిన చట్టానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది

**మొదటిపేజీ తరువాయి** – అండగా నిలిచిన ఈ పథకానికి మోదీ ప్రభుత్వం 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకొచ్చిన కొత్త చట్టం తూట్లు పొడుస్తోందని షర్మిల విమర్శించారు. కాంగ్రెస్ తెచ్చిన చట్టానికి, బీజేపీ తెచ్చిన కొత్త చట్టానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఎద్దేవా చేశారు.కొత్త చట్టం ప్రకారం ఉపాధిని హక్కుగా కాకుండా, కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా మార్చారని ఆమె మండిపడ్డారు. గ్రామసభలకు ఉండాల్సిన నిర్ణయాధికారాన్ని ఢిల్లీ చేతుల్లో పెట్టారని, 100 రోజుల పని దినాలను కుదించి, నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏడాదికి 60 రోజులు పని లేకుండా చేయడం, ఎంపిక చేసిన ప్రాంతాల్లోనే పనులు కల్పించడం వంటి నిబంధనలు పేదలకు అన్యాయం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు, కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేందుకే కేంద్రం ఈ కొత్త విధానాన్ని తెచ్చిందని విమర్శించారు. ఈ 'నల్లచట్టాన్ని' వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఏపీసీసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె ప్రకటించారు. ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, ఇతర పార్టీలను కలుపుకుని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణలో 14 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్!

**మొదటిపేజీ తరువాయి** – రిక్రూట్‌మెంట్‌లో జాప్యం జరుగుతుండటంతో ప్రభుత్వంపై నిరుద్యోగులు ఒత్తిడి తెస్తున్నారు. లక్షలాది మంది అభ్యర్థులు వయోపరిమితి దాటిపోతుందన్న ఆందోళనలో ఉన్న తరుణంలో డీజీపీ ప్రకటన వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.శాఖలో ఏటా పదవీ విరమణలు చేస్తున్న వారి సంఖ్య పెరుగుతుండటం, కొత్తగా సిబ్బంది తోడవకపోవడంతో ప్రస్తుతం ఉన్న పోలీసులపై పనిభారం రెట్టింపైంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి క్రమం తప్పకుండా నోటిఫికేషన్లు ఇస్తేనే సిబ్బంది సంఖ్య సమతుల్యంగా ఉంటుందని పోలీసు సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సిబ్బంది కొరతను అధిగమించి, క్షేత్రస్థాయిలో పనితీరును మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## చైనాకు షాకిచ్చిన భారత్.. స్టీల్ దిగుమతులపై పన్ను



**మొదటిపేజీ తరువాయి** – స్టీలు ఉత్పత్తిలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. స్టీలు దిగుమతులపై పన్ను విధిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. చైనా నుంచి దిగుమతి అవుతున్న చౌక స్టీలు ఉత్పత్తులే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి.. ముఖ్యంగా చైనా నుంచి దిగుమతి అవుతున్న పలు చౌక స్టీలు ఉత్పత్తులపై 12 శాతం పన్ను విధించింది. స్టెయిన్‌లెస్ స్టీల్ వంటి ప్రత్యేక ఉక్కు ఉత్పత్తులకు కూడా ఇది వర్తిస్తుంది.దేశీయంగా ఉక్కు తయారీదారుల ప్రయోజనాలను కాపాడేందుకు తీసుకున్న ఈ నిర్ణయంతో చైనాకు షాక్ తగలనుంది. అక్కడి నుంచి మన దేశానికి దిగుమతయ్యే వస్తువులు తగ్గనున్నాయి. చైనా, వియత్నాం, నేపాల్ దేశాలకు ఈ సుంకాలు వర్తించనుండగా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు కేంద్రం మినహాయింపు ప్రకటించింది.కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. స్టీలు ఉత్పత్తులపై దిగుమతి సుంకం మూడేళ్ల పాటు అమలులో ఉంటుంది. తొలి ఏడాది 12 శాతం పన్ను, రెండో ఏడాది 11.5 శాతం, మూడో ఏడాది 11 శాతం పన్ను వసూలు చేయనున్నట్లు పేర్కొంది.

**డీజీటీఆర్ సిఫార్సుతోనే నిర్ణయం..**

స్టీల్ దిగుమతులు గణనీయంగా పెరగడంతో దేశీయ పరిశ్రమలకు తీవ్ర నష్టం కలుగుతోందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమిడీస్ (డీజీటీఆర్) తెలిపింది. దీంతో దిగుమతి సుంకం విధించాలంటూ కేంద్రానికి సిఫార్సు చేయగా.. ఆర్థిక శాఖ తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఆంధ్రప్రదేశ్ 2025లో 11.28 శాతం ఆర్థిక వృద్ధిరేటు

**మొదటిపేజీ తరువాయి** – ఈ పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరింది.సామాజిక భద్రత పింఛన్లు: పింఛన్ల పంపిణీలో ప్రభుత్వం ఈ ఏడాది ఒక మైలురాయిని దాటింది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు సహా 31 విభాగాల లబ్ధిదారులకు పెంచిన పింఛన్లతో కలిపి ఇప్పటివరకు మొత్తం ?50 వేల కోట్ల పంపిణీ పూర్తి చేసింది. ఇది రాష్ట్ర చరిత్రలో ఒక రికార్డు.

తల్లికి వందనం: రాష్ట్రంలో విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం ?10,090 కోట్లు జమ చేసింది. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ఆర్థికంగా అండగా నిలవడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఒక కుటుంబంలో ఎంతమంది అర్హులైన పిల్లలున్నా, అందరికీ ఈ పథకం వర్తింపజేయడం విశేషం.

మహిళా శక్తి (ఉచిత బస్సు ప్రయాణం): ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు మహిళలు 3.25 కోట్ల ఉచిత ప్రయాణాలు చేయగా, ప్రభుత్వంపై ?1,144 కోట్ల భారం పడింది. దివ్యాంగులకు కూడా ఈ సౌకర్యాన్ని వర్తింపజేశారు.

అన్నదాత సుఖీభవ: రైతన్నలకు అండగా నిలిచేందుకు 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో ?6,310 కోట్లు జమ చేశారు. ఇది కేంద్రం ఇచ్చే సాయానికి అదనం.

దీపం-2: పేద మహిళలపై గ్యాస్ భారాన్ని తగ్గించేందుకు ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా అందించే పథకాన్ని ప్రారంభించారు. దీనికోసం 2,684 కోట్లు వెచ్చించి, దాదాపు 2 కోట్ల సిలిండర్లను పంపిణీ చేశారు.

వీటితో పాటు వివిధ వర్గాలకు ప్రత్యేక పథకాలను అమలు చేశారు. మత్స్యకార భరోసా కింద 1.25 లక్షల మందికి ?250 కోట్లు, ఆటో డ్రైవర్లకు ?436 కోట్లు అందించారు. పాస్టర్లు, ఇమామ్‌లు, మౌజన్‌లు, పురోహితులకు గౌరవ వేతనాలను పెంచారు. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు నెలకు ?25,000, జూనియర్ లాయర్లకు ?10,000 గౌరవ వేతనం అందిస్తున్నారు. నేతన్నలకు ఉచిత విద్యుత్, గీత కార్మికులకు మద్యం షాపుల్లో రిజర్వేషన్లు కల్పించారు. గతంలో మూతపడిన 204 అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి, 4 కోట్ల భోజనాలను అందించారు.

**పారిశ్రామిక ప్రగతి: చరిత్రను తిరగరాసే దిశగా**

2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగానికి ఒక స్వర్ణయుగమనే చెప్పాలి. పెట్టుబడులను ఆకర్షించడం, పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ చొరవతో గూగుల్ 15 బిలియన్ డాలర్ల డేటా సెంటర్, ఆర్సెలర్ మిట్టల్ 17 బిలియన్ డాలర్ల స్టీల్ ప్లాంట్ వంటి భారీ ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయి. 2029 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి లోకేశ్ చేస్తున్న కృషిని రాయిటర్స్ వార్తా సంస్థ ప్రత్యేకంగా ప్రస్తావించింది. సీఐఐ సదస్సు: విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలో ఒక మైలురాయి. ఈ సదస్సులో 610 ఒప్పందాలు జరిగాయి. వీటి ద్వారా ?13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు మార్గం సుగమమైంది.పెట్టుబడులకు ఆమోదం: ఇప్పటివరకు జరిగిన 13 రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశాల్లో ?8.55 లక్షల కోట్ల పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.కొత్త పాలసీలు: పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించేందుకు ప్రభుత్వం 23 కొత్త పాలసీలను రూపొందించింది. పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను సకాలంలో అందించేందుకు 'ఎస్క్రో ఖాతాలు' తెరిచిన తొలి రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఐటీ హబ్‌గా విశాఖ: గూగుల్ ఏఐ డేటా సెంటర్, రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రఖ్యాత కంపెనీల రాకతో విశాఖ రూపురేఖలు మారుతున్నాయి. ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు.వికేంద్రీకరణ దిశగా పరిశ్రమలు, టెక్నాలజీ: గతంలో హైదరాబాద్ కేంద్రీకృతంగా ఉన్న పారిశ్రామిక నమూనాకు భిన్నంగా, పరిశ్రమలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 'ఒక నియోజకవర్గం - ఒక ఇండస్ట్రియల్ పార్క్' విధానాన్ని ప్రకటించింది. దీని కింద ఇప్పటికే 140 నియోజకవర్గాల్లో 100 ఎకరాల చొప్పున భూమిని గుర్తించారు. ఈ ఎంఎస్ఎంఈ పార్కుల్లో యూనిట్లు స్థాపించే స్థానిక పారిశ్రామికవేత్తల కోసం రూ.500 కోట్ల క్రెడిట్ గ్యారెంటీ ఫండ్‌ను ఏర్పాటు చేశారు. రాయలసీమను టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో 'డ్రోన్ సిటీ' ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇది 40,000 ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా.బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్: రాష్ట్రంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలను అమలు చేస్తూ, పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నందుకుగాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రతిష్ఠాత్మక 'ఎకనమిక్ టైమ్స్' అందించే 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025' అవార్డు లభించింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు లభించిన జాతీయ స్థాయి గుర్తింపు.

# ఏపీలో ముందస్తు పింఛన్ల పండగ

**మొదటిపేజీ తరువాయి** – ఏపీలో నూతన సంవత్సర కానుకగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఇవాళ పండుగ వాతావరణంలో జరిగింది. సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన జరిగే ఈ కార్యక్రమం.. రేపు (జనవరి 1వ తేదీ) సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం నుంచే వాలంటీర్లు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నగదు పంపిణీ చేయగా, మధ్యాహ్నం 12 గంటల సమయానికి రికార్డు స్థాయిలో 87 శాతం పంపిణీ పూర్తయింది. ఈ నెలలో మొత్తం 63.12 లక్షల మంది లబ్ధిదారుల కోసం ప్రభుత్వం రూ.2,743 కోట్లు విడుదల చేసింది.శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా



నందిగం మండలం దీనబంధుపురంలో గతంలో పింఛన్లు నిలిచిపోయిన 9 మందికి కోర్టు ఆదేశాల మేరకు బకాయిలతో సహా పింఛన్లను పునరుద్ధరించారు. నిలిపివేసిన రోజు నుంచి ఇప్పటివరకూ లెక్కించిన మొత్తం రూ.18 లక్షలను మంత్రి అచ్చెన్నాయుడు స్వయంగా ఆ 9 మంది లబ్ధిదారులకు అందజేయడం విశేషం.

**పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు**

మరోవైపు ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు సీఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు పింఛన్ల కోసమే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎక్స్ వేదికగా వెల్లడించారు. పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ కార్యక్రమం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని, కొత్త ఏడాదిలో అందరికీ మంచి జరగాలని సీఎం ఆకాంక్షించారు.

## ఆ విషయంలో వెనుకబడిపోయాం

**మొదటిపేజీ తరువాయి** – ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందారని అన్నారు. తమకు సీట్లు దక్కలేదని కొంత మంది కాంగ్రెస్ నేతలే ఇద్దరు ముగ్గురు బరిలోకి దిగడంతో పంచాయతీ ఎన్నికల్లో కొన్ని సీట్లు కోల్పోయామని, పదేళ్లు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం వేళ్లమీద లెక్కబెట్టేంతా సీట్లు మాత్రమే గెలిచారన్నారు. రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాయుల ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.గత 20 ఏళ్లలో లేని అభివృద్ధి ఈ రెండేళ్లలో జరిగిందని ప్రజాక్షేత్రంలో నిలిచేది మనమేనన్నారు. అయితే పార్టీలో ముఖ్యనాయకులుగా ఉన్న వారు ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు చెప్పడంలో వెనుకబడిపోయామనేది వాస్తవం అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకనైనా ప్రజా ప్రభుత్వం గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రతి గడపకు తీసుకువెళ్లాల్సిన, చెప్పుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా సన్నబియ్యం ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాల్లో కూడా పేదలకు ఇళ్లు కట్టుకునేందుకు కేవలం రూ. లక్ష మాత్రమే ఇస్తున్నారు. కానీ తెలంగాణలో పేదల ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వకపోయినా మొదటి సంవత్సరంలోనే రూ. 22 వేల 500 కోట్లు ఖర్చు పెట్టి ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేసి వాటికి ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ చేయని పనులు తామే చేసినట్లు ప్రజలను మభ్యపెడితే ఇవాళ మనం ఇన్ని మంచి పనులు చేసి కూడా వాటిని చెప్పుకోలేకపోతున్నామన్నారు.

## ఆలయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి** –సరే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇటీవల రాష్ట్రంలోని ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఆలయాల్లో చోటుచేసుకున్న వరుస ఘటనలపై బుధవారం ఆత్మకూరులో మీడియాతో మాట్లాడుతూ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా ఘటనలపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ సందర్భంగా మూడు ప్రధాన ఘటనలపై తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. కోనసీమ జిల్లా ద్రాక్షారామం భీమేశ్వరాలయం వెలుపల ఉన్న శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి అరెస్ట్ చేశామని, ఆలయ సిబ్బందిపై కక్షతోనే ఆ వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తెలిపారు. అక్కడ వెంటనే నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించినట్లు పేర్కొన్నారు.అలాగే, నంద్యాల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీవి పెట్టిన వ్యవహారంపై కర్నూలు డిప్యూటీ కమిషనర్‌తో విచారణ జరిపిస్తున్నామని, బాధ్యుల నుంచి వెండి ఆభరణాలను రికవరీ చేస్తామని స్పష్టం చేశారు.ఇక సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు వచ్చినట్లు ఫిర్యాదు చేసిన భక్తుడి పట్ల దురుసుగా ప్రవర్తించిన ఉద్యోగిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించామని వెల్లడించారు. ఆలయాల పరిరక్షణ, భక్తుల భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ముక్కోటి ఏకాదశి నాడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గుర్తు చేశారు.

## పిల్లలకు సరిగ్గా అన్నం పెట్టలేని చేతగాని సర్కారు ఇది



**మొదటిపేజీ తరువాయి** – తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. కమీషన్ల కోసం బడా కాంట్రాక్టర్ల బిల్లులు రిలీజ్ చేసే రేవంత్ రెడ్డికి చిన్న కాంట్రాక్టర్ల సమస్యలు కనిపించడం లేదా? లేక కమీషన్లు రావు అని బిల్లులు ఇవ్వడం లేదా? అని అడిగారు. మన ఊరు మన బడి కార్యక్రమానికి చెందిన రూ.512కోట్ల రెడీ ఫర్ పేమెంట్ ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు బాగు చేయాలని, తద్వారా అడ్మిషన్లు పెంచి పేద, మధ్య తరగతి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కేసీఆర్ ఆలోచిస్తే, రేవంత్ రెడ్డి ఆ లక్ష్యాన్ని నీరుగా అరుస్తున్నారని ఈ సందర్భంగా హరీష్ రావు మండిపడ్డారు.మన ఊరు మన బడి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రికి రాష్ట్రంలో విద్య పట్ల ఏమాత్రం శ్రద్ధ లేదన్నారు. గురుకులాల పిల్లలకు సరిగ్గా అన్నం కూడా పెట్టలేని చేతగాని సర్కారు అని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైపోతున్నారు. ఒకవైపు బ్యాంకు వడ్డీలు, మరోవైపు కార్మికుల జీతాలు, సరఫరాదారుల బాకీలు అన్ని కలిపి కాంట్రాక్టర్లపై తీవ్రమైన ఒత్తిడి పడుతోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చేసే కాంట్రాక్టర్లను పట్టించుకోకపోవడం, చేసిన పనులకు సకాలంలో చెల్లింపులు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. అంతకుముందు కాంట్రాక్టర్లు మాట్లాడుతూ.. అప్పులు చేసి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు రాకపోవడంతో అప్పులు తెచ్చి వడ్డీలు కడుతున్నామని, కుటుంబాలు నడవడం కష్టంగా ఉందని చెప్పుకొచ్చారు.

# రెవెన్యూ ఉద్యోగులపై ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు

**వీఆర్వో నుంచి తహసీల్దారు దాకా!**

**21 మందిపై క్రమశిక్షణా చర్యలు ఆదేశించిన రెవెన్యూశాఖ**

**ఈ మేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ**




ఒకే మండలంలో పనిచేసిన తహసీల్దారు, డిప్యూటీ తహసీల్దారు, ఇద్దరు ఆర్ఐలు, 14 మంది వీఆర్వోలు, సర్వేయరు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ల మొత్తం 21 మందిపై క్రమశిక్షణా చర్యలకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.2020 సెప్టెంబరు 2వ తేదీన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విశాఖపట్నం జిల్లా (ప్రస్తుత అనకాపల్లి జిల్లా) కశింకోట మండలంలో తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా ముగ్గురు ప్రైవేటు వ్యక్తులు అక్కడ పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అప్పట్లో అక్కడ పనిచేస్తున్న తహసీల్దారు సుధాకర్ ప్రస్తుతం పదవీ విరమణ చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండానే ప్రైవేటు వ్యక్తిని కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించారు. అతనికి నెలవారీ జీతం చెల్లిస్తున్నట్లు కూడా వెల్లడైంది.ఆధారాలతో కేసు నమోదు: డిప్యూటీ తహసీల్దార్ (డీటీ), మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు) హాజరు రిజిస్టర్ నిర్వహించడంలో, పాస్‌పుస్తకాల పంపిణీ చేయడంలో, మీసేవ దరఖాస్తులు నిర్వహించడంలో విఫలమైనట్లు తేలింది. బీరువా, చేతి సంచుల్లో నగదును కూడా గుర్తించారు. పట్టాదారు పాసుపుస్తకాలను పెట్టెలో పెట్టి, రిజిస్టర్‌లో నమోదు కూడా చేయలేదు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల్ని కనీసం డౌన్‌లోడ్ కూడా చేయకుండానే గడువు ముగిసే సమయంలో తిరస్కరించారు. కుల ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్, పట్టాదారు పాసుపుస్తకాలకు కూడా నగదు వసూలు చేస్తున్నట్లు తేలింది. రికార్డులు సరిగా నిర్వహించడం లేదని గుర్తించడంతో ఆధారాలతో కేసు నమోదు చేశారు.లంచం ఇవ్వకపోతే అంతే సంగతులు: గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వోలు) సరైన పరిశీలన లేకుండానే మ్యుటేషన్ దరఖాస్తుల్ని తిరస్కరించినట్లు వెల్లడైంది. ఫారం-8 సృష్టించాక కూడా 226 మ్యుటేషన్ దరఖాస్తులను తిరస్కరించారు. 2020 జనవరి 1 నుంచి 2020 సెప్టెంబర్ 1 వరకు ఉన్న దరఖాస్తులను పరిశీలించగా సబ్ డివిజన్ దరఖాస్తులు 21 వచ్చాయి. వాటిలో 13 అడంగల్ దిద్దుబాటుకు 668 దరఖాస్తులు రాగా 566, ఎఫ్‌లైన్ దరఖాస్తులు 1,137 వస్తే 200 తిరస్కరించారు. వీఆర్వో, ఇతర రెవెన్యూ అధికారులకు డబ్బు ఇవ్వకపోతే దరఖాస్తులు తిరస్కరించినట్లు విచారణలో వెల్లడైంది.మరోవైపు ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. ఆకస్మిక తనిఖీల్లో నాలుగు చోట్ల క్రిమినల్ కేసులు ఏసీబీ అధికారులు నమోదు చేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి చెందిన 14 ఇళ్లలో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. నవంబరు 5, 6 తేదీల్లోను కూడా పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. గత నెలలో సిబ్బంది నుంచి అధికారులు పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు.ఏసీబీ గత నెలలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో చేపట్టిన తనిఖీల దర్యాప్తు కొనసాగించగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. గత కొద్దిరోజుల కిందట విశాఖలోని కొందరు ఉద్యోగుల ఇళ్లల్లో తనిఖీలు చేయగా భారీగా స్థిర, చరాస్తులను గుర్తించారు. సూపర్ బజార్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న బి.ఆనంద్‌కుమార్ ఇంట్లో సుమారు రూ.కోటి విలువైన ఆస్తులను అనిశా అధికారులు గుర్తించారు. అదే కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులను నిర్వహిస్తున్న త్రిపురగిరి సుధారాణి ఇంట్లో దాదాపు రూ.కోటి విలువైన స్థిర, చరాస్తుల పత్రాలను కనుగొన్నారు. సబ్‌రిజిస్ట్రార్ మోహనరావు ఇంట్లోనూ స్థిరాస్తులు, మోటారు వాహనాలకు సంబంధించి పలు ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ రోజంతా జరిపిన తనిఖీల్లో కొంత నగదు, బంగారు ఆభరణాలు కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

# గంజాయి సరఫరా ముగ్గురు నిందితులకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఒక్కొక్కరికి రూ15,000 జరిమానా

**గొల్లపల్లి డిసెంబర్ 31 ప్రజా మంటలు :** గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్మకానికి పాల్గొన్న ముగ్గురు నిందితులకు జగిత్యాల జిల్లా సెషన్స్ జడ్జి నారాయణ 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.15,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.నిందితుల వివరాలు మారంపల్లి లక్ష్మణ్ బాలపల్లి ·గా2 దొమ్మటి కార్తిక్ అబ్బాపూర్ ·గా3మల్యాల అజయ్ పెగడపల్లి 16-02-2024 ఇద్దరు వ్యక్తులు బజాజ్ పల్సర్ బైక్ పై నిషేధిత గంజాయిని సరఫరా చేస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ, సతీష్ పోలీసు సిబ్బందితో చిల్వకోడూర్ జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు బ్యాగ్‌తో రావడాన్ని గమనించి వారిని ఆపే ప్రయత్నం చేయగా, తప్పించుకునేందుకు యత్నించారు. పోలీసుల చాకచక్యంతో వారిని పట్టుకొని బ్యాగ్‌ను పరిశీలించగా, ప్లాస్టిక్ ప్యాకెట్లు, గంజాయి ఉన్నట్లు గుర్తించిరు గంజాయి 13.282 కిలోలు, విలువ రూ.2,65,640/-కేసు విచారణలో సేకరించిన సాక్ష్యాలు ఆధారంగా, న్యాయమూర్తి నారాయణ నిందితులకు 7 సంవత్సరాల జైలు శిక్ష ఒక్కరికీ రూ.15,000 జరిమానా విధించారు ఎస్పి మాట్లాడుతూ ఈ కేసు లో నిందితుల చర్యలు చట్ట విరుద్ధమైనవే కాకుండా, సమాజానికి హానికరమైనవి గా గుర్తించి గంజాయి వంటి మత్తు పదార్థాల పెంపకం, సరఫరా, విక్రయం వంటి అక్రమ కార్యకలాపాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ,ఇలాంటి నేరాలకు పాల్పడిన వారెవ్వరూ శిక్ష తప్పించుకోలేరని తెలిపారు. యువత చెడు అల్లవాట్లకు , ఇటువంటి అక్రమ వ్యాపారాలకు దూరంగా ఉండి, చట్టాన్ని గౌరవించి సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన సీఐ,రామ్ నర్సింహారెడ్డి,ఎస్ఐ, సతీష్ ,పిపికే. మల్లేశం గౌడ్ , సిఎంఎస్ ఎస్ఐ. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్, సిఎంఎస్ కానిస్టేబుల్ రాజు నాయక్,కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# టి.పి.టి.ఎఫ్ నూతన సంవత్సర(2026) కాలమణిని ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు ఎం.సంజయ్ కుమార్






**జగిత్యాల డిసెంబర్ 31 (ప్రజా మంటలు) :** ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల-వైద్యులు సూద కళ్యాణ్ కుమార్, బిల్డర్&సర్వేయర్ వెయ్య గంగయ్య గార్ల సౌజన్యంతో రూపొందించిన టీ.పీ.టీ.ఎఫ్ జగిత్యాల జిల్లాశాఖ టేబుల్ మరియు వాల్ క్యాలెండర్ లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సమస్యల కోసం, విద్యారంగ అభివృద్ధి కొరకు చేసే కృషిని అభినందిస్తూ, ఉపాధ్యాయ-విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు తనవంతుగా కృషి చేస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్ మాట్లాడుతూ టి పి టి ఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ క్యాలండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాలెండర్లు రూపొందించిన వైద్యులు డాక్టర్ కళ్యాణ్ కుమార్, బిల్డర్ అండ్ సర్వేయర్ వెయ్య గంగయ్య కృతజ్ఞతలు తెలియజేసారు. ఈనూతన సంవత్సరంలోనైనా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలని,ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని, అన్ని రకాలైన పెండింగ్ బకాయిలను వెంటనే మంజూరు చేస్తూ, పిఆర్సి ప్రకటించాలని, రిటైర్డ్ ఎంప్లాయిస్ యొక్క బిల్లులను జాప్యం లేకుండా- ఉద్యోగ విరమణ పొందిన నాటికే చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని,మధ్యాహ్న భోజనం నిర్వహణ పూర్తి బాధ్యతలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి అప్పగించాలని,మధ్యాహ్న భోజనము విషయంలో ప్రధానోపాధ్యాయులు-ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాఠశాలల్లో ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, వివిధ రకాలైన యాప్లను నియంత్రించాలని, అన్ని పాఠశాలలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రతి కాంప్లెక్స్ పాఠశాలకు ఒక కంప్యూటర్ ఆపరేటర్ను నియమించి, వివిధ రకాలైన ఆన్లైన్ పనులను అట్టి కంప్యూటర్ ఆపరేటర్కు అప్పగించాలని,తద్వారా ఉపాధ్యాయులు తమ బోధనను నిరాటంకంగా కొనసాగించుటకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో దంత వైద్యులు సూద కళ్యాణ్ కుమార్,బిల్డర్&సర్వేయర్ వెయ్య గంగయ్య,టీపీటీఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు కొక్కుల రాంచంద్రం,ఎడ్ల గోవర్ధన్, సీనియర్ ఫెడరేషన్ నాయకులు సూద రాజేందర్,నాగేంద్రం,సంఘనభట్ల రవీందర్,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్,సింగు సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు కూరగాయల చంద్రశేఖర్,ఎక్కలదేవి రవి,గండి రాజయ్య, రాచమల్ల మహేష్, వేముల సుధాకర్,గొల్లపల్లి సత్యనారాయణ ,అప్పాల గంగయ్య, నాగరాజు,లావుద్య రాజయ్య,పి.రాజనర్సయ్య, ఫక్రుద్దీన్, భీమరాజు, మనోహర్, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో పెన్షనర్ల బకాయిల విడుద ప్రకటించాలి - హరి అశోక్ కుమార్



**జగిత్యాల (రూరల్) డిసెంబర్ 31 (ప్రజా మంటలు) :** అసెంబ్లీ ఎన్నికల హామీల మేరకు పెన్షనర్ల పెండింగ్ బకాయిల విడుదల, పీఆర్సీ అమలు, పాత పెన్షన్ పథకం పునరుద్ధరణను అసెంబ్లీలో ప్రకటించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.జిల్లాలో టీ.పి.సి.ఏ. ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పెన్షనర్ల పక్షోత్సవాల్లో పాల్గొని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఏప్రిల్ 1 తర్వాత పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఇప్పటికీ ప్రయోజనాలు అందలేదని, వెంటనే పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు.పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని, వృద్ధాప్యంలో ఉద్యోగులు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పలువురు జిల్లా, మండల స్థాయి నేతలు పాల్గొన్నారు.

## మాతాశిశు ఆసుపత్రి ప్రారంభంపై రాజకీయ వివాదం - కొప్పుల ఈశ్వర్ ధర్నా



**ధర్మపురి డిసెంబర్ 31 (ప్రజా మంటలు) :** ధర్మపురి పట్టణంలో నిర్మించిన 50 పడకల మాతాశిశు సంరక్షణ కేంద్రం ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో నిన్న ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో, ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.7 కోట్ల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణం పూర్తై ప్రారంభించబడిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండు సంవత్సరాలుగా సేవలు ప్రారంభం కాలేదని అన్నారు. ధర్మపురి ప్రాంత ప్రజలకు ఈ ఆసుపత్రి ఎంతో అవసరమని, తక్షణమే వైద్య సిబ్బంది, వసతులు కల్పించాలని కోరారు.ప్రభుత్వం త్వరగా స్పందించి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ లో దౌర్జన్యం చేసిన వారిపై కేసు నమోదు

**గొల్లపల్లి డిసెంబర్ 31 ప్రజా మంటలు :** వెల్గటూర్ మండలం రాజరాంపల్లి లో మంగళవారం రాత్రి భూపతి నాగరాజు, మరో ముగ్గురు వ్యక్తులు కలిసి మద్యం మత్తులో, రాజారంపల్లి లోని భారత్ పెట్రోల్ బంకు కు వచ్చి, అక్కడ పని చేస్తున్న వ్యక్తిని కొట్టినారన అదే సమయంలో అక్కడికి ఒక స్కూల్ విద్యార్థులతో కూడిన బస్ రాగా, వారిపట్ల కూడా పైకూడా దురుసుగా ప్రవర్తించి, హంగామా చేసినారని పెట్రోల్ బంక్ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ,ఉదయ్ కుమార్ తెలిపారు.

## పదవి విరమణ పొందిన ఏ ఆర్ ఎస్ ఐ సయ్యద్ తకీద్దీన్ కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



**జగిత్యాల డిసెంబర్ 31 (ప్రజా మంటలు) :** పోలీస్ శాఖలో గత 30 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఏ ఆర్ ఎస్ ఐ సయ్యద్ తకీద్దీన్ ను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువ లతో ఘనంగా సన్మానించారు.సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమని అన్నారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు.అనంతరం పదవి విరమణ పొందిన ఏఆర్ ఎస్ సయ్యద్ తకీద్దీన్ ని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు కిరణ్ కుమార్, వేణు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా దాసరి తిరుపతి గౌడ్



**గొల్లపల్లి డిసెంబర్ 31 ప్రజా మంటలు :** గొల్లపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మండల సర్పంచులు సమక్షంలో చిల్వకోడూర్ సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ఆశీస్సులతో అలాగే మండలంలోని నాతోటి సర్పంచుల సహకారంతో ఎన్నికకు సహకరించిన ప్రతి సర్పంచికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు రాబోవు రోజుల్లో సర్పంచులకు ఉన్న సమస్యలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## టీడీఎఫ్ న్యూజెర్సీ వనిత చేయూత ప్రాజెక్ట్

**హైదరాబాద్ లో బ్యూటిషన్ కోర్స్ ప్రారంభం**




**సికింద్రాబాద్, డిసెంబర్ 31 ( ప్రజామంటలు) :** తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టిడిఎఫ్) వనిత చేయూత ప్రాజెక్టులో భాగంగా బంజారాహిల్స్ బస్తీ మహిళలకు ఉచిత బ్యూటిషన్ కోర్సును ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని టీడీఎఫ్ న్యూజెర్సీ సభ్యురాలు ఇందిరా శ్రీరామ్, టీడీఎఫ్ యూఎస్ఏ చైర్మన్ మురళి చింతల పాణి, టీడీఎఫ్ యూఎస్ఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ దినేష్ అనీ రెడ్డి, కవిత చెల్ల, టిడిఎఫ్ ఇండియా అధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి, టిడిఎఫ్ ఇండియా వనిత చేయత అధ్యక్షురాలు టి. వాణి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రభుత్వ అనుబంధ సంస్థ సెట్విన్ సహకారంతో ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు టి. వాణి తెలిపారు. బస్తీలోని పేద మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేసి స్వయం ఉపాధి సాధించాలని ఇందిరా శ్రీరామ్ కోరారు.సుమారు రూ.లక్ష వరకు విలువ చేసే ఈ కోర్సును టిడిఎఫ్ పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు మట్ట రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ముఖ్యంగా మహిళలకు స్వయం ఉపాధి కల్పించే శిక్షణలతో పాటు అవసరమైన ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తున్నట్లు డాక్టర్ దినేష్ అనీ రెడ్డి, కవిత చెల్ల పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ మహిళలకు అవసరమైన ప్రతి సహకారాన్ని టిడిఎఫ్ అందిస్తుందని మురళి చింతల పాణి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఏరియా మేనేజర్ అమీనా భాను, టిడిఎఫ్ యూఎస్ఏ, టిడిఎఫ్ ఇండియా సభ్యులు, బంజారాహిల్స్ ఎంఎటిబి నగర్ బస్తీ మహిళలు, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన సంవత్సరానికి స్వాగతంగా నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ



**సికింద్రాబాద్, డిసెంబర్ 31 ( ప్రజా మంటలు ) :** నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయులు, అనాథలకు మానవతా కార్యక్రమం నిర్వహించారు. విపరీతమైన చలితో ఇబ్బందులు పడుతున్న ఫుట్‌పాత్‌లపై నివసించే నిరాశ్రయుల్ని దృష్టిలో పెట్టుకుని అర్ధరాత్రి వేళ దుప్పట్ల పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా స్కై ఫౌండేషన్ ఫౌండర్ & ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ్ కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. చలికాలంలో నిరాశ్రయులు పడే కష్టాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని తదితర సభ్యులు పాల్గొని దుప్పట్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. నూతన సంవత్సరాన్ని సేవతో ప్రారంభించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.

## భక్తుల భక్తికి నిదర్శనం - హుండీ ఆదాయం

**కొత్త కొండ వీరభద్ర స్వామి హుండీ ఆదాయం రూ.8.68 లక్షలు బ్యాంకులో జమ**



**భీమదేవరపల్లి, డిసెంబర్ 31 (ప్రజా మంటలు) :** కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో బుధవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో గణనీయమైన ఆదాయం లభించింది. హుండీలో వచ్చిన నోట్ల రూపంలో రూ.8,04,270, నాణేల రూపంలో రూ.64,472 గా మొత్తం రూ. 8, 68,743 ఆదాయాన్ని పూర్తిస్థాయిలో లెక్కించారు. ఈ లెక్కింపును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్, బ్యాంక్ సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించి, వచ్చిన మొత్తాన్ని బ్యాంకులో జమ చేశారు. బ్యాంకులో జమ చేసిన అనంతరం దేవస్థానం కార్యనిర్వాహక అధికారి పి. కిషన్ రావుకు జమ చేసినట్లు రసీదు అందజేశారు. అనంతరం ఈవో ఆ రసీదును జూనియర్ అసిస్టెంట్‌కు అప్పగించి, సంబంధిత డీసీఆర్‌లో వెంటనే జమ చేయాలని ఆదేశించారు. హుండీ లెక్కింపు కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించబడిందని దేవస్థానం అధికారులు తెలిపారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



**చిగురుమామిడి డిసెంబర్ 31 (ప్రజా మంటలు) :** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు వారు తీసుకోవలసిన పౌష్టిక ఆహారం గురించి అవగాహన కల్పించారు. పిల్లల చేత అనేక రకాలైన ఫ్రూట్స్. వెజిటేబుల్స్ తో కూడిన పౌష్టిక ఆహారాన్ని తయారు చేయించి పిల్లలందరికీ రుచి చూపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ ఈ రోజుల్లో పిల్లలు చాక్లెట్. కేకులు. పిజ్జాలు. బర్గర్ లాంటి జంక్ ఫుడ్ తినడం వల్ల అతి తక్కువ వయసులోనే బిపి. షుగర్. ఊబకాయం లాంటి వ్యాధులకు గురి అవుతున్నారు కావున అలాంటివి తినకూడదు అని పిల్లలకు తెలియ చెప్పడానికి ఈ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది అన్నారు. సాధారణంగా 31 డిసెంబర్ రోజు అందరూ కేకులు కట్ చేసి కూల్ డ్రింక్స్ తాగుతారు కానీ మా పాఠశాలలో కేకులు. చాక్లెట్. కూల్ డ్రింక్స్ నిషేధించాము ఎవరైనా పుట్టినరోజు జరుపుకోవాలంటే కూడా కేకులు. చాక్లెట్స్ బదులుగా క్యారెట్. బీట్రూట్. ఆపిల్స్. ఖర్జూర లాంటి పండ్లు మాత్రమే తెచ్చి వాటిని కట్ చేసి పుట్టినరోజు జరుపుకోవాలని నిబంధన చేశాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ మరియు ఉపాధ్యాయులు మంజుల. రమ్య. శైలజ. సంధ్య. సమత. శిరీష. రాధిక. సుస్మిత. సనా ఆఫ్రీన్. జరీనా బేగం. చాందిని మాలిక్. సంగీత కుజూర్. ఎలిజిబెత్ లక్రా మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తిరుగు ప్రయాణంలో త్రికుటేశ్వర ఆలయ దర్శనం చేయండి

**కొత్తకొండ సంక్రాంతి జాతరకు వచ్చే భక్తులకు విజ్ఞప్తి**



**భీమదేవరపల్లి, డిసెంబర్ 31 (ప్రజా మంటలు) :** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, వీరభద్ర స్వామి దర్శనం అనంతరం తమ తిరుగు ప్రయాణంలో కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ముత్తారం త్రికుటేశ్వర ఆలయం ను సందర్శించాలని ఆలయ భక్త బృందం విజ్ఞప్తి చేసింది. ముత్తారం త్రికుటేశ్వర ఆలయంలో బ్రహ్మసూత్రం గల శివలింగం కొలువై ఉండటం విశేషం. కాకతీయుల కాలానికి చెందిన అద్భుత శిల్పకళతో నిర్మితమైన ఈ ప్రాచీన ఆలయం, కాకతీయుల కళావైభవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. శిల్పాల్లో కనిపించే సూక్ష్మ నైపుణ్యం, ఆలయ నిర్మాణ శైలి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి సోయగాల మధ్య, ప్రశాంత వాతావరణంలో ఉన్న ఈ ఆలయాన్ని దర్శించడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు మనసుకు ప్రశాంతతను కలిగిస్తుందని భక్తులు చెబుతున్నారు. కొత్తకొండ జాతరకు వచ్చే భక్తులు ఈ అరుదైన చారిత్రక ఆలయాన్ని దర్శించి, శివకృప పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. కేవలం దర్శనానికే కాకుండా, మన ప్రాంతపు చరిత్ర, సంస్కృతి, శిల్ప సంపదను తెలుసుకునే అవకాశం కూడా ఈ త్రికుటేశ్వర ఆలయ సందర్శన ద్వారా లభిస్తుందని వారు పేర్కొన్నారు.

## రోల్లవాగు ప్రాజెక్ట్ ను పరిశీలించిన జీవన్ రెడ్డి




**జగిత్యాల (రూరల్) డిసెంబర్ 31 (ప్రజా మంటలు) :** బీర్పూర్ మండలంలోని రోళ్లవాగుఅరగుండాల ప్రాజెక్టును మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు. ప్రాజెక్టు ద్వారా రైతులు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్నారు.రోళ్లవాగు నుంచి నీరు సక్రమంగా అందేలా కాలువలు, గేట్లు, స్లూయిస్ మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే మత్స్యకారులకు నష్టపోయిన మత్స్య సంపదను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రబీ సీజన్‌కు ముందు రైతులకు సాగునీరు అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

## మానకొండూరులో ఉద్యమకారుల భూమి హక్కుల కోసం భూపోరాటం కల్వకుంట్ల కవిత



**కరీంనగర్ డిసెంబర్ 31 (ప్రజా మంటలు) :** తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మానకొం డూరులో భూపోరాటం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురా లు కల్వకుంట్ల కవిత, జాగృతి జనం బాటలో భాగంగా, ఉద్యమకారులతో కలిసి వంటా వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిసెలో పాలు పొంగించి, ఉద్యమకారుల ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం, రూ.25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆమె స్పష్టం చేశారు.ఆంధ్రా పాలన కాలంలో ఉద్యమానికి అనుకూలంగా వార్తలు ప్రసారం చేస్తూ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన జర్నలిస్టులకు కూడా తప్పనిసరిగా భూములు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ప్రతి ఒక్కరికీ భూమిపై హక్కు ఉండాలని, ఆ హక్కు కోసం తెలంగాణ జాగృతి చివరి వరకు పోరాటం చేస్తుందని కవిత స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో ఇదే తరహా భూపోరాటాలు కొనసాగిస్తామని, ఉద్యమకారుల న్యాయమైన హక్కుల సాధనకు అండగా నిలుస్తామని ఆమె పేర్కొన్నారు.

# 2025లో మెరిసిన హైదరాబాద్ మహానగరం

**ఒకవైపు అందాల భామలు, ఇంకోవైపు భారీ పెట్టుబడులు**

**2025లో హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలు**

**ఈవెంట్ నిర్వహించాలన్నా భాగ్యనగరమే కేరాఫ్ అడ్రస్**

**పెట్టుబడులకు క్యూ కట్టిన కంపెనీలు**

**ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇక్కడి నుంచే పరికరాలు**




2025లో హైదరాబాద్ ఎంతో కీర్తిని గడించిందనే చెప్పాలి. ఈ ఏడాది భాగ్యనగరానికి సిరులు కురిశాయి. హైదరాబాద్‌లో ఏ ఈవెంట్ నిర్వహించిన సక్సెస్ అయింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలకు హైదరాబాద్ వేదికైంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్, మిస్ వరల్డ్, మెస్సి ది గోట్ పర్యటన, సల్మాన్‌ఖాన్ ఇండియన్ సూపర్‌క్రాస్ రేసింగ్ లీగ్, హైదరాబాద్ బుక్ ఫెయిర్ వంటి ప్రత్యేక ఈవెంట్లను సమర్థంగా నిర్వహించి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఎక్కడైనా ఈవెంట్ నిర్వహించాలన్నా దానికి భాగ్య నగరాన్నే ఎంచుకునే స్థాయికి ఎదిగింది. ఆపరేషన్ సిందూర్‌లో యుద్ధవిమానాలు, చంద్రయాన్ పరిశోధనకు నగరం నుంచే పరికరాలు వెళ్లాయనే విషయం తెలుసు కదా. ఆయా కార్యక్రమాల సమర్థ నిర్వహణతో అత్యంత సురక్షిత నగరంగా ప్రపంచానికి గట్టి సందేశాన్నే పంపించింది.ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలు జనవరి 3 నుంచి 5 వరకు హెచ్ఐసీసీ వేదికగా వైభవంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్లని సంఘటితం చేసి తెలుగు భాష, తెలుగు జాతి వారసత్వ సంపద, సాహిత్యం పరిపుష్టం చేయడానికి పలు సమావేశాలు, చర్చలు, సమాలోచనలు, కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ మహాసభలు ఎంతో వైభవంగా జరిగాయి.హైదరాబాద్ నగరం వేదికగా బయో ఏషియా సదస్సు ఘనంగా నిర్వహించారు. బయో టెక్నాలజీ రంగ పరిశ్రమలు, మార్పులు, నూతన ఆవిష్కరణలు చర్చించడానికి ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు ఈ సదస్సును నిర్వహించారు. ఇందులో సుమారు 50 దేశాల నుంచి 3000 మంది ప్రతినిధులు హాజరు అయ్యారు. ఈ బయో ఏషియా సదస్సులో 200 కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి.నగరం వేదికగా బయో ఏషియా సదస్సు ఘనంగా నిర్వహించారు. బయో టెక్నాలజీ రంగ పరిశ్రమలు, నూతన ఆవిష్కరణలు, మార్పులపై చర్చించడానికి ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు ఈ సదస్సు నిర్వహించారు. ఇందులో సుమారు 50 దేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. 200 కంపెనీలు.. తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి.ది గోట్ ఇండియా టూర్ పర్యటన నేపథ్యంలో ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సి డిసెంబరు 13న హైదరాద్‌కు వచ్చారు. మెస్సి రాకతో నగరం మొత్తం ఫుట్‌బాల్ జోష్‌లో మునిగిపోయింది. మెస్సితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడటంతో ఆ సంబరం అంబరాన్ని అంటింది. ఆరోజు రాత్రి సుమారు గంటపాటు ఉప్పల్ స్టేడియంలో కనిపించడంతో క్రీడా అభిమానులు ఉర్రూతలు ఊగారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌ని ఎంతో ప్రతిష్మాత్మకంగా నిర్వహించింది. మీర్‌ఖాన్‌పేటలోని భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 8,9 తేదీల్లో ఈ సదస్సు కొనసాగింది. సీఎం రేవంత్‌రెడ్డి సమిట్ విజయవంతమయ్యేలా కృషి చేశారు. ఈ సదస్సు చివరిరోజు తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు.హైదరాబాద్ సిటీ వేదికగా 72వ ఎడిషన్ మిస్ వరల్డ్-2025 పోటీలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో మొత్తం 108 దేశాల నుంచి పోటీదారులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్ మే 10న ప్రారంభమైంది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియం వేదికగా నిలిచింది. అనంతరం చార్మినార్, గోల్కొండ కోట సందర్శన, లాడ్ బజార్ హెరిటేజ్ వాక్ చేశారు. మే 31న గ్రాండ్ ఫినాలేలో థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాత ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకున్నారు.ఇలాంటి ఎన్నో కార్యక్రమాలకు హైదరాబాద్ మహానగరం వేదికైంది. హైటెక్ సిటీలో జనవరి 24 నుంచి 26 వరకు హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ అనేక అంశాలపై చర్చించారు. డిసెంబరు నెలలో జరిగిన హైదరాబాద్ బుక్ ఫెయిర్. ప్రసాద్ ఐమాక్స్‌లో ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించారు. హైదరాబాద్ నగర వేదికగా దేశంలోనే అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ కామికాన్ ఇండియా 2025-26 జరిగింది. బాలీవుడ్ నలుడు సల్మాన్‌ఖాన్‌కి చెందిన ఇండియన్ సూపర్‌క్రాస్ రేసింగ్ లీగ్ కూడా ఇక్కడి గచ్చిబౌలి స్టేడియంలోనే నిర్వహించారు.

# కనీస ప్రమాణాలు పాటించని డ్రైవింగ్ స్కూల్స్

**ఇష్టానుసారంగా నిర్వహణ**

**నిబంధనలు పాటించని 15 డ్రైవింగ్ స్కూల్స్‌పై చర్యలు**

**పాత వాహనాలకు మరమ్మతులు చేసి వాటితోనే శిక్షణ**

**ఆర్టీవో నిర్ణయించిన ప్రకారం శిక్షణ సొమ్ము వసూలు**

**చేయకుండా నచ్చినట్లు వసూళ్లు**



విజయనగరం జిల్లాలో ప్రైవేటు డ్రైవింగ్ స్కూళ్లు నిబంధనలు పట్టించుకోవడం లేదు. ఎక్కడికక్కడే ఏర్పాటు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడం, వినియోగదారులతో కొందరి దురుసు ప్రవర్తన, అధిక వసూళ్లపై వచ్చిన ఫిర్యాదులతో ఎట్టకేలకు అధికారులు రంగంలోకి దిగారు. ఇటీవల చేపట్టిన తనిఖీల్లో ఉన్నవాటిల్లో సగం మేర విరుద్ధంగా నడుస్తున్నాయని తేల్చారు.

**ఇలా కొనసాగుతున్న కేంద్రాలు**

జిల్లావ్యాప్తంగా 27 వరకు కేంద్రాలున్నాయి. ఇటీవల అధికారులు జరిపిన తనిఖీల్లో మూడింటిని రద్దు చేశారు. మరో 12 కేంద్రాల లైసెన్సులను సస్పెండ్ చేశారు. వీటిల్లో పూర్తిస్థాయిలో శిక్షణ గదుల్లేవు. ఒకటి, రెండున్నా వాటిలో కార్యాలయాలు నడుపుతున్నారు. అర్హతల్లేని శిక్షకులు కొత్త వారికి శిక్షణ ఇస్తున్నారు. గత కొన్నేళ్లుగా వారే శిక్షణ తీసుకునే వారికి తర్ఫీదు ఇస్తున్నారు. పాత వాహనాలకు మరమ్మతులు చేసి వాటినే శిక్షణకు ఉపయోగిస్తున్నారు. శిక్షణ ఇచ్చే డ్రైవర్‌కు మెకానికల్ డిప్లొమా అర్హత ఉండాలి. వాహనం నేర్చుకునే వారికి ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలి. రేడియేటర్, ఇంజిను, టైర్లు చెక్ చేసుకోవడంపై క్లారిటీగా వివరించాలి. బైక్ అయినా కార్ అయినా మినిమమ్ మెయింటెనెన్స్, బేసిక్ అంశాలపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి. సరైన శిక్షణ లేని డ్రైవింగ్‌తో నిత్యం వందల సంఖ్యలో ప్రమాదాలు చోటు జరుగుతున్నాయి. ఒక్క కేంద్రానికీ విశాలమైన శిక్షణ ప్రాంగణం లేదు. జాతీయ రహదారులు, గ్రామీణ దారుల్లో శిక్షణ ఇస్తున్నారు. సరైన కండిషన్‌లో లేని వాహనాలే శిక్షణకు వినియోగిస్తున్నారని వెల్లడైంది. ముందుగా ఖాళీ స్థలంలో శిక్షణ ఇవ్వాలి. డ్రైవింగ్ బాగా వచ్చిన తర్వాతే రోడ్డుపైకి రావాలి. సాధారణంగా శిక్షణ ఇచ్చే సమయంలో కనిష్ఠంగా ఇద్దరు గరిష్ఠంగా ముగ్గురు మాత్రమే వాహనంలో ఉండాలి. శిక్షణ వాహనాల్లో ఐదుగురు, ఆరుగురు అభ్యర్థులు ఉంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

**ఇలా ఉండాలి**

పాఠశాల నిర్వహించేవారికి విశాలమైన ప్రాంగణాలుండాలి. నాలుగు చక్రాలైతే ఎకరా స్థలం తప్పనిసరి. ప్రభుత్వ గుర్తింపు అవసరం. చోదక రంగంలో అయిదేళ్ల అనుభవం ఉంటేనే లైసెన్సు మంజూరు చేస్తారు. ట్రేడ్ మార్కు నమోదు చేసుకోవాలి. ఎంఎస్ఎంఈ, బీమా పాలసీ, పాన్, టాన్‌లతో పాటు సంబంధిత ఆర్టీవో నుంచి డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ లైసెన్సు పొందాలి.తరగతుల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలి. అందులో డ్రైవింగ్ నియమ నిబంధనలకి సంబంధించి ఛార్ట్ ఏర్పాటు చేయాలి. ముందుగా వారం పాటు తరగతులు నిర్వహించాలి. థియరీ కోసం కనీసం 8 గంటలైనా కేటాయించాలి. ఏ సైన్ బోర్డ్ ఏం సూచిస్తుందో వివరించి చెప్పాలి. ఇంటర్ నేషనల్ డ్రైవింగ్ నిబంధనలపై అవగాహన కల్పిస్తే శిక్షణ తీసుకునే వారికి ఉపయోగకరంగా ఉంటుంది. క్లచ్, యాక్సిలరేటర్, బ్రేక్ తదితరాలను ఎలా ఉపయోగించాలో నేర్పించాలి. శిక్షణ తరగతుల్లో వాటిని చూపించాలి. రోడ్డు నిబంధనలు, సంకేతాలపై అవగాహన తప్పనిసరిగా కల్పించాలి.

**నచ్చినట్టు వసూళ్లు**

నగరానికి చెందిన ఇద్దరు యువకులు ఓ శిక్షణ కేంద్రానికి వెళ్లారు. నెలకు రూ.4 వేలతో పాటు అదనంగా మరో రూ.5 వేలు కడితే లైసెన్సు కూడా వచ్చేలా చేస్తామని యజమాని తెలిపాడు. అలా వద్దని యువకులు చెబితే రెండూ కలిపి తీసుకోవాలని పట్టుబట్టాడు. ఎక్కడికెళ్లినా అంతేనని చెప్పడంతో తప్పక శిక్షణ తీసుకున్నారు.కొన్ని కేంద్రాల నిర్వాహకులు లెసెన్సులు ఇప్పిస్తామంటూ అదనంగా నగదు వసూలు చేస్తున్నారు. ఆర్టీవో నిర్ణయించిన ప్రకారం శిక్షణ సొమ్ము వసూలు చేయాలి. కానీ నచ్చినట్లు తీసుకుంటున్నారు. ఇకనుంచి ఆ పరిస్థితి లేకుండా చూస్తామని రవాణాశాఖ ఉప కమిషనర్ మణికుమార్ తెలిపారు. నిబంధనలు పాటిస్తేనే లైసెన్సులు పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. రోడ్ల పక్కన నడుపుతున్నవారు, గదులు, యంత్రాలు లేనివారు తప్పనిసరిగా అన్నీ సమకూర్చుకోవాలని చెప్పారు.

# ద్రాక్షారామంలో శివలింగం ధ్వంసం

**ఘటనపై సీఎం చంద్రబాబు ఆగ్రహం**

**క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు కీలక ఆధారాలు సేకరణ**

**6 బృందాలతో నిందితుల కోసం అన్వేషణ**

**ఘటనపై కొనసాగుతున్న దర్యాప్తు**



దక్షిణ కాశీగా విరాజిల్లే క్షేత్రం, శక్తిస్వరూపిణిగా దర్శనమిచ్చే జగన్మాత, 14 అడుగుల ఎత్తుతో పరమేశ్వరుడు, ఊరి చుట్టూ శివలింగాలు ఇవన్నీ దక్ష వాటికగా పిలిచే ద్రాక్షారామంలో కనువిందు చేస్తాయి. కొన్ని వందల సంవత్సరాల నాటి చరిత్ర ఉన్న ఈ భీమేశ్వర ఆలయం పంచారామాల్లో ఒకటిగా, శక్తి పీఠాల్లో ప్రధానమైనదిగా సుప్రసిద్ధం కావడం విశేషం. అలాంటి క్షేత్రంలో భీమేశ్వరాలయంలో అపచారం జరిగింది. కపాలేశ్వర స్వామి లింగాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసుల ముమ్మర దర్యాప్తు చేపట్టారు. శివలింగం ధ్వంసం చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తోటపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. శివలింగం ఎందుకు ధ్వంసం చేశారన్న కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ప్రసిద్ధ పంచారామ క్షేత్రమైన ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో సోమవారం అర్ధరాత్రి ఉత్తర గోపురం సమీపంలో సప్తగోదావరి ఒడ్డున ఉన్న కపాలేశ్వర స్వామి లింగాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మంగళవారం ఉదయం స్థానికులు చూడటంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.సమాచారం అందుకున్న కాకినాడ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆయన ధ్వంసమైన శివలింగాన్ని పరిశీలించారు. ఇప్పటికే క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణులు కీలక ఆధారాలను సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేశామన్నారు. 6 బృందాలతో నిందితుల కోసం అన్వేషిస్తున్నట్లు ఎస్పీ వివరించారు. శివలింగంపై సుత్తి వంటి ఆయుధంతో కొట్టి ధ్వంసం చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన జరిగిన చోట సీసీ కెమెరాలు లేకపోవడంతో చుట్టు పక్కల ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజీని విశ్లేషిస్తున్నారు. ధ్వంసమైన శివలింగం స్థానంలో మరో లింగాన్ని ప్రతిష్ఠించారు. దానికి ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగు తోంది. ద్రాక్షారామంలో దుండగులు శివలి ంగాన్ని ధ్వంసం చేయడంపై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై దేవాదా యశాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డితో ఆయన మాట్లాడారు. బాధ్యులను గుర్తించి, వారిని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. తాను ఇప్పటికే కలెక్టర్, ఎస్పీతో పాటు జిల్లా మంత్రితోనూ మాట్లాడినట్లు మంత్రి ఆనం సీఎంకు వివరించారు. "నిందితులను గుర్తించేందుకు 4 ప్రత్యేక పోలీసు బృందాలను నియమించాం. ధ్వంసమైన శివలింగం స్థానంలో కొత్త దాన్ని పునఃప్రతిష్ఠ చేశాం. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో వేదపండితులు, అర్చకులతో శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం" అని మంత్రి ఆనం వివరించారు. దర్యాప్తు వివరాలు ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని సీఎం సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ఆలయాల పరిసరాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ద్రాక్షారామంలో శివలింగం ధ్వంసంపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్న ఆరా తీశారు. కలెక్టర్, ఎస్పీతో ఫోనులో మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని మంత్రి ఆదేశించారు. ధ్వంసమైన శివలింగం స్థానంలో కొత్త విగ్రహం పునఃప్రతిష్ఠ అభినందనీయం అన్నారు. ఇలాంటి దుష్కృత్యాలకు పాల్పడినవారిని ఎంతటి వారైనా విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు.

# 'నా అన్వేషణ' అన్వేష్ పై హైదరాబాద్ లో కేసు

**సనాతన ధర్మం, హిందూ దేవుళ్లపై అన్వేష్**

**అనుచిత వ్యాఖ్యలు**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన కరాటే కళ్యాణి**

**అభ్యంతరకర కంటెంట్ ను యూట్యూబ్ లో**

**ప్రసారం చేశాడని ఆరోపణ**



ప్రముఖ యూట్యూబర్ 'నా అన్వేషణ' ఛానల్ నిర్వాహకుడు అన్వేష్ పై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. సనాతన ధర్మంపై, హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అభ్యంతరకర కంటెంట్ ప్రసారం చేశారని కరాటే కళ్యాణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ విదేశాల్లో పర్యటిస్తూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. ట్రావెల్, లైఫ్ స్టైల్ సహా ఇతరత్రా కంటెంట్ ను తన ఛానల్ లో ప్రసారం చేస్తూ తెలుగు రాష్ట్రాల్లో యూట్యూబర్ గా పేరుపొందాడు. అయితే, ఇటీవల హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు.అన్వేష్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. మండిపడ్డ నెటిజన్లు, ఆయన ఫాలోవర్లు అన్ సబ్ స్క్రైబ్ చేసి రిపోర్ట్ కొడుతున్నారు. అన్వేష్ వ్యాఖ్యలపై ఖమ్మం జిల్లా దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఖానాపురంహవేలి ఠాణాలో అన్వేష్‌పై కేసు నమోదైంది. తాజాగా, కరాటే కళ్యాణి ఫిర్యాదుతో హైదరాబాద్ లో మరో కేసు నమోదైంది.

# శ్రీవారి లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి కేసు

**సిట్ విచారణకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**

**వైఎస్సార్సీపీ కీలక నేత విన్నపంతోనే చిన్న అప్పన్నకు సాయం**

**కొనుగోళ్ల కమిటీలో నాలుగు నెలలే ఉన్న**

**కల్తీ నెయ్యి కేసులో సిట్‌కు వివరించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి సరఫరా కేసులో కోవూరు ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని సిట్ అధికారులు ఇటీవల విచారించారు. నెల్లూరులోనే ఆమెను ప్రశ్నించినట్లు సమాచారం. 2019 సెప్టెంబరు నుంచి 4 నెలల పాటు ఆమె తిరుమల తిరుపతి దేవస్థానంలో కొనుగోళ్ల కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. అప్పటి తిరుమల తిరుపతి దేవస్థానం అధ్యక్షుడు, కొనుగోళ్ల కమిటీ సభ్యులను విచారిస్తున్న క్రమంలోనే ప్రశాంతిరెడ్డినీ ప్రశ్నించారు. నెయ్యి కొనుగోలుకు టెండర్లు ఎలా పిలుస్తారు, విధివిధానాలేమిటని అడిగినట్లు తెలుస్తోంది.తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ అధ్యక్షుడు, వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్న అప్పన్న బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడానికి కారణమేంటని ఆమెను ప్రశ్నించారు. వైఎస్సార్సీపీలోని కీలక నేత విన్నవించడంతోనే తొలుత నెలకు రూ.50 వేలు, అనంతరం రూ.25 వేల చొప్పున కొంతకాలం ఇచ్చామని ప్రశాంతిరెడ్డి సమాధానమిచ్చారు. తాము ఎందరికో మానవతా దృక్పథంతో సాయం చేస్తుంటామని అందులో భాగంగానే అతనికీ డబ్బులు ఇచ్చామని తెలిపారు. చిన్న అప్పన్న ఎప్పుడూ తమ దగ్గర పని చేయలేదని, పీఏగానూ లేరని బదులిచ్చారు. అతనికి దిల్లీలో ఉద్యోగం ఇవ్వాలని కూడా సిఫార్సు చేయలేదని స్పష్టం చేశారు. టెండర్ నిబంధనలు సరళతరం చేసినప్పుడు కూడా తాను కొనుగోళ్ల కమిటీలో లేనని చెప్పారు.కల్తీ నెయ్యి కేసులో ఈ నెల 23న మంత్రి పార్థసారథిని సైతం సిట్ ప్రశ్నించింది. వైఎస్సార్సీపీ హయాంలో 2019 సెప్టెంబరు నుంచి రెండేళ్ల పాటు ఆయన కూడా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా ఉన్నారు. అప్పట్లో ఆయన్ను కొనుగోళ్ల కమిటీలోనూ సభ్యుడిగా నియమించారు. 2020 మార్చిలో కొవిడ్ తర్వాత నుంచి తాను పెద్దగా బోర్డు వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదని, కల్తీ నెయ్యి గురించి తనకు తెలియదని పార్థసారథి చెప్పినట్లు సమాచారం. అధికారులే అంతా చూసుకుంటారని సమాధానం చెప్పారని తెలుస్తోంది.మరో వైపు కల్తీ నెయ్యి కేసులో ఫిర్యాదు ఇచ్చిన మురళీకృష్ణకు కూడా ఇందులో ప్రమేయం ఉందని సిట్ భావించడంతో ఆయననూ నిందితుల జాబితాలో చేర్చింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదు ఇచ్చిన సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా ఉన్న శ్యామలరావును సాక్షిగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన్ను కూడా కొన్ని రోజుల క్రితం విచారించారు. కల్తీ గురించి అనుమానం ఎప్పుడు వచ్చింది ఎందుకు వచ్చింది నమూనాలను గుజరాత్‌లోని ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపడం వరకూ తన వద్ద ఉన్న సమాచారాన్ని అంతా ఆయన సిట్ అధికారులకు చెప్పారు.తిరుమల లడ్డూ తయారీకి తమిళనాడు దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ మీ హయాంలోనే కల్తీ నెయ్యి సరఫరా చేసినా మీరెందుకు గుర్తించలేదని అప్పట్లోనే ఎందుకు చర్యలు తీసుకోలేదని సిట్ అధికారులు తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని ప్రశ్నించారు. తిరుపతి అలిపిరి సమీపంలోని సిట్ కార్యాలయంలో సుమారు రెండున్నర గంటల పాటు భూమనను విచారించిన సంగతి తెలిసిందే. టెండర్లు పిలవడం, ఖరారు చేయడం అంతా అధికారులే చూసుకుంటారని తనకేం సంబంధమని అధికారుల ఎదురు ఆయన సమాధానం ఇచ్చినట్లు సమాచారం.

# చలికాలంలో మండుతోన్న కూరగాయల ధరలు మాంసం ధరలతో పోటీ!

**పెరిగిన కూరగాయల ధరలు - కూరగాయలతో పాటు చికెన్, గుడ్ల ధరలు పైపైకి**

**కొనుగోలుదారుడిలో పట్టుకున్న కూరగాయల భయం**

**మార్కెట్‌కు వెళ్లి కూరగాయలు కొనలేని స్థితిలో సామాన్యులు**



చలితో పాటే కూరగాయలు, చికెన్, గుడ్ల రేట్లు సామాన్య జనాలను వణికిస్తున్నాయి. ఈ చలి తీవ్రత పెరగడంతో కూరగాయలపై బాగా ఎఫెక్ట్ పెరిగింది. దీంతో కొద్దిరోజులుగా ధరలు అమాంతం పెరుగుతుండటంతో పేద, మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతోంది. మరోవైపు చలి తీవ్రత కారణంగా కోళ్ల ఉత్పత్తి తగ్గడంతో చికెన్, గుడ్ల ధరలు సామాన్యుడికి అందటం లేదు.గత అక్టోబరులో వచ్చిన మొంథా తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తోడు ఇప్పుడు ఈ చలి తీవ్రత వీటి రేట్లపై తీవ్ర ప్రభావమే చూపించదని వ్యాపారులు చెబుతున్నారు. ఈ క్రమంలో వరంగల్ లక్ష్మీపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోయాయి. కూరగాయలు ధరలు ఎంతని అడగడానికే సామాన్య కొనుగోలుదారుడు భయం పడుతున్నాడు.సాయి సోమవారం మార్కెట్‌కు వెళ్లాడు. అక్కడ కూరగాయలు, గుడ్లు తీసుకోవాలని అనుకున్నాడు. ఒక షాపుకి వెళ్లి కేజీ బెండకాయలు ఎంతని అడిగితే రూ.80లని ఆ అమ్మే వ్యక్తి చెప్పారు. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. పోయిన వారం వస్తే అదే బెండకాయలు కేజీ రూ.40లకి తీసుకున్నానని ఆమెతో చెప్పాడు. అప్పుడు ఆమె చలి తీవ్రత పెరిగింది కదా బాబూ! దిగుబడి కూడా తగ్గింది అందుకే ఈ రేట్లు ఉన్నాయని చెప్పారు. అలాగే దొండకాయ, కాకరకాయ రేట్లు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. అక్కడే గుడ్లు షాపు ఉంటే అక్కడికి వెళ్లి డజను గుడ్లు ఎంతంటే రూ.84 అని చెప్పాడు. పోయినవారం ఒక గుడ్డు రూ.5 అని అంతలోనే రూ.2లు పెరిగిందా అని అవాక్కు అయ్యాడు. ఇంక చేసేదేమీ లేక కొంచెం మొత్తంలో కూరగాయలు కొనుక్కొని ఇంటికి వెళ్లిపోయాడు.వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో ధరల నియంత్రణపై అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో రిటైల్ ధరలు మరింత ఎక్కువగా ఉన్నాయి. సాధారణంగా ప్రతిరోజు మార్కెట్‌కు వచ్చిన సరకు డిమాండ్‌ను అనుసరించి ధరలను నిర్ణయించి, మార్కెట్ అధికారులు ధరల బోర్డులో సరకు ధరలను ప్రదర్శిస్తారు. అయితే మార్కెట్ పరిధిలో ఆ ధరలను మించి వ్యాపారులు విక్రయించేందుకు అవకాశమే లేదు. అయితే మార్కెట్ చుట్టూ చిరు వ్యాపారులు విస్తరించడంతో మార్కెట్‌లో తక్కువ ధరకు సరకు కొని మార్కెట్ వెలుపల రెట్టింపు ధరలకు అమ్ముతున్నారు. అసలే కూరగాయల ధరలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో చిరు వ్యాపారులు తీరు వినియోగదారులకు భారంగా మారింది.జిల్లా పరిధిలోని వర్ధన్నపేట, ఖిలావరంగల్, ఐనవోలు మండలాల్లోని కొన్ని గ్రామాలు, సంగెం మండలం వంజరపల్లి తదితర గ్రామాల్లో వాతావరణం అనుకూలతల మేరకు డిసెంబరు నుంచి మార్చి వరకు మాత్రమే టమాట పండిస్తూ వస్తున్నారు. అయితే ఈసారి డిసెంబరులో చలి తీవ్రత కారణంగా టమాట దిగుబడి భారీగా తగ్గిపోయిందని రైతులు చెబుతున్నారు. దీంతో వ్యాపారులు ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా మదనపల్లి, కర్ణాటకలోని చింతామణి, భాగ్యపల్లి తదితర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి మార్కెట్‌లో విక్రయాలు జరుపుతున్నారు. గత నెల కిలో టమాట రూ.20 ఉంటే మంగళవారం రూ.60కు పెరిగింది. దీంతో కొనుగోలుదారులు ఎలా కొని తినాలి. అని తలలు పట్టుకుంటున్నారు.రెండు నెలల క్రితం ఇలానే కూరగాయ ధరలు అమాంతం పెరిగిపోయాయి. అప్పుడు మొంథా తుపానుతో పాటు శ్రావణ మాసం రావడంతో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. ఆ సమయంలో చికెన్, గుడ్ల రేట్లు కాస్త తక్కువగానే ఉన్నా, కాయగూరల ధరలు మాత్రం మండిపోయాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI S HARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI . TELTEL/2021/81092 : PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com